# పెళ్ళికట్నం

రచన:
జే. వి. రాధాకృష్ణ



'కట్నం' అన్నమాట వినపడేసరికి మాటుళ్ళో సుబ్బయ్య 'అమ్మోయ్! అదే నాయిల్లు కూల్చేసింది' అని ఒక పెద్ద కేకవేసి వీధులంట పరుగెడతాడు.

కారణం మరేంలేదు. సుబ్బయ్యకు అదృష్టమో, దురదృష్టమో కాని భగవంతుడు వరసగా ఆరుగురు ఆడపిల్లలను అనుగ్రహించాడు. ఆటుపైన ఒక మగబిడ్డ పుట్టాడు. ఆతనిది సామాన్యసంసారం. ఓ అయిదారెకరాల కొంద్ర వుంది. స్వంతంగా వ్యవసాయం చేసుకొంటాడు. పైగా వూళ్లోవారి కొందరివి పది పన్నెండు యకరాలభూమి అపరకం పుచ్చుకుని పేద్యం చేస్తున్నాడు. మొత్తానికి ఎలాగైతేనేం కాపురం సాగిపోతూవుంది.

పెద్దకూతురు రామానుజమ్మ యీడేరి రెండేళ్ళయిన తరవాత సుబ్బయ్య పెళ్ళిప్రయత్నాలు ప్రారంభించాడు. చదువుకొన్నవాడికి, భూమి వున్నా లేకున్నా పిల్లనియ్యాలని భార్యపట్టు. చదువుకున్నవాడైతే కట్నాలు యివ్వలేం. ఒకరికి కష్టపడి యేదైనా యిస్తే మిగిలినపిల్లల పెళ్ళిళ్ళకూడా డిటోప్రకారమే సాగించవలసి వుంటుంది, కనక పదెకరాల భూమివున్న వారికిస్తానని సుబ్బయ్య. ఆలుమగల మధ్య ఆర్నెల్లపాటు ఘోరయుద్ధం జరిగింది. యుద్ధంలో చివరికి నరసాయమ్మే నెగ్గింది. సుబ్బయ్య విద్యావంతుడైన యువకులకోసం అన్వేషణ ప్రారంభించాడు. కాలేజీలున్న వూళ్ళకు యాత్రలు జరిపాడు. ఏజెంట్లని వుసికొల్పాడు.

ఎక్కడకువెళ్ళినా బి. ఏ. చదువుతూంటే 25 వేలు, ఇంటర్మీడియెట్ విద్యార్థి అయితే 15 వేలు. యీమొత్తంలో దరిదాపు సగంవరకూ వేరే లాంఛనాలకు షరత్తులు.

భార్యపోరు పడలేక, కూతురు యింట్లో బొద్దుగా ఎదిగి కూర్చోవడంవల్ల యిరుగూ పొరుగూ నోళ్ళు నొక్కుకుంటున్నారని విని, సుబ్బయ్య రాజమండ్రి కాలేజీలో బి.ఎస్.సి, చదువుతున్న రామారావుచౌదరి తనకు అన్నివిధాలా నచ్చినందున ఆతని తలిదండ్రులతో సంప్రదించి 20 వేల రూపాయల కట్నం, 10 వేలరూపాయల లాంఛనాలు యియ్యడానికి ఒడంబడి, పెళ్ళి అయిందంటే అయిందనిపించాడు.

మొత్తం 30 వేలరూపాయల అప్పుతో అమ్మాయి అత్తవారింటికి వెళ్ళింది. రెండేళ్ళు గడిచేసరికి రెండోపిల్ల శేషాయమ్మ పుష్పవతి అయింది. కలిసొచ్చిన బంధువుల సంబంధం 10 వేలు కట్నమిస్తే చాలునని సుబ్బయ్య బావమరిది ఒక సంబంధం కుదిర్చాడు. ఆ పిల్లాడు ఏదో కంపెనీలో మదరాసులో ఉద్యోగం చేసుకుంటున్నారని విని, సంగతి సందర్భాలుచూసి సుబ్బయ్య "బాగుందికాని తప్పురేదని" కాళ్ళు చాచాడు. నరసాయమ్మ తన నగలు అమ్మేసి 5 వేలు తెచ్చింది. బావమరిదిదగ్గరే ఓ పదివేలు అప్పుచ్చు


బపితావారి...
ప్రత్యేక తయారింపులు
, సీఫోర్, , మూస్త్రీ,
, రావ్ టూ, , సెలెక్ట్ ఒన్
, దట్ సెలెక్షన్.
ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు - బనియన్లు.
తయారించువారు:
Phone: 22909
BAPITA KNITTERS
Lakshmi Nagar, Tirupur - 638602.

కొని సుబ్బయ్య, శేషాయమ్మకుకూడా మూడుముళ్లూ వేయించాడు.


వడ్డీ అనలుకంటె భయంకరంగా పెరుగుతూవుంది. షాహుకారు పంటలనాటికివచ్చి పంట యింకా కొయ్యకుండానే జట్టికింద అమ్మివేసి ఆ వచ్చినకాస్తా పట్టుకపోతూ వుంటాడు అమరకంలో రెండవపంట లాపతు మిగిలే కాసిని గింజలతోను సుబ్బయ్యకు కాలక్షేపం కష్టమయింది,

అప్పులబాధ హెచ్చుకాగా పాత్రసామగ్రికూడా సుబ్బయ్య అమ్మి షాహుకారుకు చెల్లించుకోక తప్పిందికాదు. మరో కొండాది పూరుకుని షాహుకారు దావావేసి ఆ భూమి కాస్తా తను దుక్తపరుచుకొన్నాడు. పదిమంది పాలికాపుడి చెప్పగా ఓ రెండువేలురూపాయలు రొఖ్ఖంయిస్తే అది కాస్తా దావమరిది తాక్కున్నాడు.

ఈసరిస్థితిలో అతను మమకారాలు సరిగా యివ్వలేనేమో అని యినాండ్రా ఆడువాళ్ళు వ్యవధి పూర్తికాగానే మరొకళ్ళ పేర మార్చివేసుకొన్నారు.

ఇక సుబ్బయ్య అవస్థ దుర్భరమైపోయింది. మంచం పట్టాడు. మనోవ్యాధి పట్టుకొని నరసాయమ్మకూడా కృశించిపోసాగింది. చివరికి జబ్బుపడింది. ఆజబ్బుతో మరి తేరుకోలేదు. మిగిలిన ఆయిదుగురు పిల్లలతో సుబ్బయ్య అవూరిలో బ్రతకలేక అమలాపురం చక్కాపోయాడు. అక్కడ రేవులో కూలిపనికి కుదిరాడు. దానితో యిప్పుడు కాలక్షేపం. అల్లుళ్ళలో ఒక్కరూ ఆతనిస్థితికి జాలిపడరు. సాయం చెయ్యరు. పెద్దకూతురు యెప్పుడైనా సామాన్యంగా భర్తకి తెలియకుండా ఓ వందరూపాయలు పంపిస్తుంది. దానితో పిల్లల గుడ్డలు కొంటాడు సుబ్బయ్య.

ఇప్పుడు కట్నమని యెవరైనా అంటే తనస్థితి అంతా ఒక్కసారి జ్ఞాపకంవచ్చి, చంటిపిల్లవాడిలా యేడుస్తాడు. ఉన్మాదిలా పరిగెడతాడు. ఇంతకీ కట్నం మాహాత్మ్యం ఇది.

మన్నికకు, ఆహ్లాదానికి....

పంజు టెక్స్‌వారి

♦ మాస్టర్ ♦ ఫాంటెక్స

ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.


## కట్నం అంటే?

కట్నం అంటే యేమిటి? ఇది దేశంలో ఎప్పుడు ప్రారంభమయిందని, దీని పుట్టు పూర్వోత్తరాలనుగురించి ప్రశ్నిస్తే సమాధానం యిదమిత్థమని చెప్పేది కష్టం.

'కట్నం కానుక' అన్నమాట యెప్పటినుంచో వాడుకలో వుంది. ఈమాటను మనం తరచు పెళ్ళిళ్ళసందర్భంలోనే వింటూవుంటాం. ఫలానావారి అబ్బాయికి మా అమ్మాయిని యిస్తున్నాం అంటే 'కట్నం కానుక యేమైనా యిస్తున్నారా?' అని అడగడం వాడుక.

ఒకరిపిల్లను ఒకరికిచ్చి పెళ్ళిచేస్తే ఆడపిల్ల తలిదండ్రులు తమపిల్లకి భర్త కాబోతున్న యువకునిపట్ల తమ గౌరవాన్ని, ఆదరాభిమానాలని ప్రకటించడంకోసం కేవలం లాంఛనప్రాయంగా కట్నం యివ్వడం ఒక అలవాటులో ఆరంభమైంది. ఈ అలవాటు ఆచారంగా అనుశృతంగా నారంభించింది. పేదలైనా, సంపన్నులైనా యీ లాంఛనలు పాటించడం మర్యాదయింది, ఈ కట్నాల్ని, కానుకల్ని గురించి వరుని తలిదండ్రులు పూర్వంలో యేమీ అడిగేవారు కారు. వధువు తలిదండ్రులు తమశక్తిని అనుసరించి తమకు తోచినదేదో యిచ్చేవారు. వధూవరుల గుణరూపాలే ఆనాటి సంబంధనిశ్చయాలకు ప్రాతిపదిక.

కాలం గడిచినకొలదీ యీమర్యాద ఒక షరతుగా ఎలా మారిందో అది ఇతిహాసిక పరిశోధకులో, చరిత్రకారులో నిర్ణయించాలి కాని అస్మదాదులకు శక్యం కాదు.

ఈ కట్నం కానుకలను అడుగడానికి మూలకారణం పురుషులు కాదనీ, స్త్రీలే అయివుండవచ్చుననీ, స్త్రీలు సహజంగా ఆభరణాలు, చీరలు, అలంకారాలు మొదలైన వాటి యెడ యెక్కువ ప్రీతికలవారు కనుక తమ సహజ దౌర్బల్యమే ప్రోత్సహింపగా కట్నం కానుకలమాట అడగడం రివాజయిందని కొందరు చెబుతారు.

మరికొందరు తమ కుమారులను చదివించడానికి శక్తిలేకనో, యే యిబ్బందులైనావుండి ఆ చదువు సాగించడంకోసం కట్నం అక్కరలేకపోయినా పోనీ యే బి. ఏ. వరకో విద్యకయ్యే వ్యయం భరించమంటారు.

కట్నంకింద యిచ్చేమొత్తాన్ని నిర్ణయించకపోయినా, చివరికి ఆమొత్తానికి యీ చదువుఖర్చు మూడింతలు అవుతుంది.

ఇంతకీ ఆడపిల్లను తలిదండ్రులు కనడమే పాపమూ అనిపిస్తుంది. ఆడపిల్ల అంటే ప్రకృతిస్వరూపం. ఆమెను మానవుడు వస్తుతః పూజించడం ధర్మం. వివాహబంధం రీత్యా భార్యఅయి, భర్తకు అమె అర్ధాంగి అవుతుంది. నీతి:

శాంతంపళతా సహాతర్మిణిగావుండి వుపచర్య చేస్తుంది. ఏం జేసినా ముందు యీ అర్ధాంగలక్ష్మి సంసారసుఖం, తలిదండ్రులు యిచ్చే కట్నం కానుకలపైన ఆధారపడి వుంటుంది.

కౌంట్ యూయిహామన్ తన 'Moments and confessions of a Modern Seer' గ్రంథంలో 'స్త్రీ పూజ వీయ. ఆమెను ఒక చిత్తరువును యెలాగైతే భద్రమైన స్థానంలోవుంచి ప్రాణపదంగా చూసుకుంటామో, అలాగే ప్రాణపదంగా చూసుకోవాలి' అని వ్రాశాడు.

ఇది గుర్తించేవాళ్ళు దేశంలో యెంతమంది? గుర్తించి స్త్రీని దేవతామూర్తిగా భావించి 'కార్యేషుదాసి' శ్లోకానికి అనుగుణ్యంగా వర్తించేవారు యెంతమంది?

* * *

పేదవారి కంటె యీ కట్నం నిబంధనప్రాయంగా మారింది పెద్ద కుటుంబాలలోనే. కొంచెం పెద్దతరహా కుటుంబాలలో పెళ్ళి ఆయిందంటే కట్నం 10 వేలనుంచి యాభై వేలవరకూ సాగుతుంది. ఇది చదువునుబట్టి పెరుగుతుంది. ఇది దురాచారమని ఖండితంగా చెప్పడానికి సందేహము యేమీ లేదు. ఇది ప్లేగుకంటెకూడా భయంకరమైనది. దీన్ని రూపుమాపడానికి యే కఠినశాసనమూ లేక పోయింది. సభ్యత వ్యాపించిన యే దేశంలోనూ యిది లేదు, ఒక్క భారతదేశంలో తప్పితే.

నిరక్షరాస్య సంసారంలో యిది వుందని అంటామా అంటే విద్యార్ధులలోకూడా వున్నట్లు లక్షలాది నిదర్శనలు వున్నది.

ఆమధ్య కలకత్తాలో ఒక చిన్న చిత్రం జరిగింది. ఒక కుటుంబంలో యిద్దరు యువతులు వున్నారు. ఆ యువతులకు తల్లి లేదు, తండ్రి వున్నాడు. ఒక అమ్మాయి డాక్టరుగా వుంది. ఇంకోకావిడ స్కూల్లో వుపాధ్యాయినిగా వుంది. తండ్రికి పెద్దవాళవుతున్నకొలది ఒకటే బెంగ. కుమార్తెలకు పెళ్ళి కాలేదనేదే ఆ బెంగ.

చదువుకొన్న పిల్లలు కాబట్టి తండ్రి, వారి అందచందాలను, చదువును, వృత్తి విద్యలనుగురించి సంక్షేపంగా వివరిస్తూ 'వరులు కావాలి' అని నాలుగైదు దిన పత్రికలలో ప్రకటించాడు. ఆలా ప్రకటించేసరికి 700 దరఖాస్తులకు పైగా వచ్చినవట. మేము పెళ్ళాడతామంటే మేము పెళ్ళాడతామని.

పోనీ ఆ అమ్మాయిలు యేదో వృత్తిలోవుండి సంపాదిస్తున్నారు అని భావించి, కట్నాలు ఆశించకుండా దరఖాస్తులు యేదైనా వస్తవేమో అని ఆశించిన వారితండ్రికి నిరాశే కలిగింది.

ఎల్లప్పుడూ.......

టి. ఎన్. హెచ్. వారి

* సైనిక్స్ * ఆర్. ఓ.

కలర్ బనిన్లనే

ఉపయోగించండి.

ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.

ఏ దరఖాస్తు చూసినా "పెళ్ళి చేసుకుంటాం గాని, ఏమిస్తారు కట్నం?" అని లేకుండా ఒక్క దరఖాస్తయినా లేదు. కట్నం యిచ్చే స్థితిలో తండ్రి లేడాయె. ఉన్న డబ్బంతా పిల్లల చదువుకే చెల్లిపోయింది. పిల్లలు అప్పుడే పిల్లల తల్లులు కావలసిన య్యీడు కూడా గడిచి పోతున్నందువ, ఎలాగైనా వాళ్ళని ఒక యింటివాళ్ళుగా చేస్తే తాను ఓ ఆర్నెల్లు ఒక కూతురు దగ్గర, మరో ఆర్నెల్లు మరో కుమార్తె దగ్గర వుండవచ్చునని అతని భ్రమ.

ఆ వచ్చిన దరఖాస్తులలో నూటికి నూరూ విద్యార్థులు, ఉద్యోగస్థులు వ్రాసినవే. వారిలో అనేకులు కట్నాన్ని వాంఛించారు. కొందరు కట్నం కాకపోతే కానుక లివ్వమన్నారు. Cash కాకపోతే Kind అయినా యివ్వమన్నారన్నమాట.

కొందరు చదువుకుంటున్నవారు ఆ పిల్లల తండ్రిని తమ విద్యకు finance చెయ్యమని అడగడానికి సంకోచించలేదు. ఒకాయన బి. ఏ. ప్యాసైనాడట. ఐ. పి. ఎస్. చదువుతాననీ, దానికయ్యే వ్యయమంతా భరించమనీ అడిగాడు. మరొక సుందరుడు తనకు చిన్న కారు కొని పెడితే అమ్మాయితో కలిసి షికార్లు కొడతానన్నాడు.

మరో కళాజీవి వధువు తనతో పాటు ఫిలిం కంపెనీలో చేరి, ఫిల్ములలో నటించడానికి ఒప్పుకుంటే పెళ్ళాడతానన్నాడు.

మరో నర్తనాభిజ్ఞుడు ఆమెకు కథాకళి, మణిపూర్ నాట్య భంగిమాలేమైనా తెలిస్తే వ్రాయమన్నాడు.

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితం. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమ్మాత్రము బాధ్యులు కాదు. —సంపాదకుడు.

IS:4984-80

ISI

FINE

GIRI

ISI మార్కు గల గిరివారి అత్యుత్తమమైన తయారింపులు.

* గిరి ఫస్ట్‌క్వాలిటి * గిరిటెక్స్ * గిరి కూల్‌టెక్స్ బనియన్లు

మరియు * డ్రమ్స్ & * బ్రీఫ్స్. వీటిని ఎల్లప్పుడూ వాడి ఆనందము పొందండి.

—————— : వివరములకు : ——————

**GIRI TEX** Phone: 21795

**81-B. RAMAIAH COLONY - TIRUPUR - 638 602.**

ఇలా యేది చూసినా కట్నం అపేక్షించో, కానుకల నపేక్షించో వ్రాయబడినవే కనిపించినవి. ఆ తండ్రి విభ్రాంతుడైనాడు.

ఒకనాడు ఆ పిల్లల మేనత్తకొడుకు వచ్చాడు. అతడు ఎం. ఏ. ప్యాసైనాడు. ఎక్కడెక్కడనో వుద్యోగాలు చేసి రెండు నెలల క్రితమే కలకత్తా వచ్చాడు.

అతనికింకా పెళ్ళి కాలేదు. ఆ మాట విని పిల్లలిద్దరికీ ప్రాణము లేచివచ్చినట్లయింది. తమలో యెవర్ని పెళ్ళికి అడినా సరేనని వారు ఆశ పడ్డారు. ఆ రాత్రి అతడు వారి దగ్గరనే వున్నాడు. అందరినీ సినిమాకు తీసుకు వెళ్ళాడు.

ఆ పిల్లలతండ్రి అవనీంద్ర ముఖోపాధ్యాయుడు. అతనితో పెళ్ళి మాట ప్రస్తాపించాడు. అన్నింటికీ 'ఊఁ' అన్నాడు. చివరికి తల్లితో చెప్పి 'ఊఁ' అనిపించి ముహూర్తము పెట్టించవచ్చు నన్నాడు.

మరునాడు సీల్దా వెళ్ళాడు. వారం రోజులకు ఉత్తరం వచ్చింది. దానిలో మూడే ముక్కలున్నవి. "అమ్మకి పూర్వపు బుద్ధులు యింకా పోలేదు. 50 వేలు రూపాయలు కట్నం కావాలంటున్నది. ఇక్కడ రిటైరు జడ్జీ జస్టిస్, ఫణిమోహన్‌గారి అమ్మాయితో వివాహానికి నేను రావడానికి ముందే నిశ్చయమై పోయింది, క్షమించండి" అని వుంది.

ఆ వుత్తరం చదివి ముగ్గురూ నివ్వెర పోయినారు.

* * *

పిల్లలు తమకు పెళ్ళే వద్దన్నారు. ఆఖరున ఒక ఉత్తరం వచ్చింది. ఒక డాక్టరు జబల్‌పూరునుంచి కలకత్తా రివన్ ఆసుపత్రికి ట్రాన్స్‌ఫర్ అయినాడు. ఆయన భార్య పోయి మూడు నెలలయింది. చంటిపిల్ల ఏడాది ప్రాయంది వున్నది. ఆ పిల్లను ఆదరించడానికి మార్గం లేక, పిల్లని జాగ్రత్తగా పెంచితే చాలుననీ, తనకు కట్నం కానుక అక్కర్లేదనీ యెంతో జాలిగా వుత్తరం వ్రాశాడు. ఆయన పేరు బాబూ నరేంద్రకుమార్.

పెద్దపిల్ల సరళ హృదయంలో మాతృభావం పొంగి, పొర్లింది. ఆమె ఆ డాక్టరును పెళ్ళి చేసుకుంటానంది. తండ్రి ఫోన్ చెయ్యగా అతడు వచ్చి మాట్లాడినాడు. మంచిరోజున పెళ్ళి అయిపోయింది.

ఇక నీలాలక మాత్రమే మిగిలిపోయింది. నరేంద్రబాబు తన బంధువు యదునందన ముఖర్జీతో నీలాలకను గురించి మాట్లాడినాడు.

యదునందనుడు కూడా రివన్ హాస్పిటల్‌లోనే పని చేస్తున్నాడు. ఆయనకు తల్లిదండ్రులు లేరు. అయితే పేదవాడు. కష్టపడి చదువుకొని పైకి వచ్చాడు. యదుందరనునికి నరేంద్రబాబంటే యెంతో భక్తి. కాగా ఆయన మాటను నిరాకరించలేక పోయాడు. నిజానికి అతనికి ఇంకా ఒకటి రెండేళ్ళు ఆగాలనే వుంది. కాని నీలాలకను చూసినతరవాత అభిప్రాయం మారింది. ఆ సౌందర్యం అతణ్ణి ముగ్ధుణ్ణి చేసింది.

అతడు మారు మాటాడక పెళ్ళి చేసుకున్నాడు.

అయితే తండ్రికి మాత్రం ప్రజల కట్న వ్యామోహం, నవ్వు, యేడుపు కూడా పుట్టించేయి.

[సశేషం]

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali St, Madras-600 079
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.